నమస్తే తెలంగాణ

# అప్లికేషన్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ ఎర్త్ సిస్టంపై వర్క్‌షాప్

దుండిగల్, ఆగస్టు 6: నగరశివారు, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ సమీపంలోని 'ఇన్‌కాయిస్'(భారతజాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం)లో మంగళవారం అప్లికేషన్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ ఎర్త్ సిస్టంపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో), నేషనల్ రిమోట్‌సెన్సింగ్ సెంటర్ నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు భూ శాస్త్రాల మంత్రిత్వశాఖ సెక్రెటరీ డా.రవిచంద్రన్, మాజీ సెక్రెటరీ డా.శైలేశ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వర్క్‌షాపునకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు పరిశ్రమలకు చెందిన ప్రతినిధులతో పాటు పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఐడీయాదాన్, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, ఇన్‌కాయిస్ గ్రూపు డైరెక్టర్ డా.బాలకృష్ణన్ టీఎం.నాయర్ తదితరులు పాల్గొన్నారు.

07/08/2024 | Hyderabad | Page : 7
Source : https://epaper.ntnews.com/